

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,19 జనవరి 2026 | 8 పేజీలు


## తెలుగుజాతి

# ‘ఆత్మగౌరవ’ శిఖరం..





- సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్!
- యుగపురుషుడి వర్ధంతి వేళ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘన నివాళి
- ఢిల్లీ పీఠాన్ని కదిలించిన ధీశాలి..
- పేదల గుండెల్లో కొలువున్న దేవుడు: మంత్రి సుభాష్ ఉద్ఘాటన

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసి, విశ్వవ్యాప్తంగా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటిన యుగపురుషుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని రామచంద్రపురం నియోజకవర్గంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు.

**రాజకీయాల్లో నూతన శకానికి నాంది..** ఈ సందర్భంగా పసలపూడి బైపాస్, కొత్తూరు సెంటర్లలోని ఎన్టీఆర్ విగ్రహాలకు

- తరువాయి 2లో..

## సోమవారం

# యధావిధిగా పిజిఆర్ఎస్

- ప్రజా సమస్యల పరిష్కారానికి మీ కోసం
కాల్ సెంటర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నా రు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ విజ్ఞప్తి చేశారు.ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం జనవరి 19న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఎపి.జివోవి.ఇన్. వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీలస్వీకరణకార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామ న్నారు. అర్జీదారులు ఈవిషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్,మండల కార్యాలయాలులేదామున్సిపల్ కార్యాల యాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్..** ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటలకు రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల తహసీల్దార్లు తప్పనిసరిగా ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే

- తరువాయి 2లో..

## తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని

# పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్

- ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో, వాడపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే బండారుతో పాటుగాతెదేపానాయకులు ఆకుల రామకృష్ణ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం పేదలకు వస్త్ర దానం, అన్నదానం చేశారు.గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగుల కు పండ్లు,జ్యూస్‌లతో కూడిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతవరకూ అజరామరంగా స్వర్గీయ ఎన్టీఆర్ కీర్తి నిలిచి ఉంటుందన్నారు.సమాజ అభివృద్ధి కోసం కృషిచేసాడని అన్నారు.రెండు రూపాయలకే కిలో బియ్యం,పేదలకు పక్కా గృహాల నిర్మాణం, సగం నరికే చీర, ధోవతీ పథకం, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్తు అందించడం, సింగిల్ విండో విధానంలో సహకార పరపతి సంఘాల్లో తక్కువ వడ్డీకే రుణాలు అందజేత, కరణం, మున్సబ్ వ్యవస్థల రద్దు,మండల వ్యవస్థ ఏర్పాటు,మహిళలకు ఆస్తి హక్కు కల్పించడం వంటి అనేక నిర్ణయాలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. సూర్య చంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. కొత్తపేటలో 2019 ముందు అన్న క్యాంటీన్‌ద్వారా పేదలకు రూ.5లకే భోజనం అందించే వాళ్ళమని, గత ప్రభుత్వ

- తరువాయి 2లో..

# భక్తిశ్రద్ధలతో ‘బల్లల పండుగ‘

-బల్లల పండుగ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్
-స్థానిక సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది
-పర్యాటక కేంద్రంగా రాజమహేంద్రవరం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** చారిత్రక రాజమహేంద్రవరంలోని శేషయ్య మెట్ట రజక కళ్యాణ మండపం నందు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ‘బల్లల పండుగ‘ మహోత్సవంలో రాష్ట్రపర్యాటక,సాంస్కృతిక, సినిమా టోగ్రఫీశాఖ మంత్రి కందులదుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ వేడుకల్లో ఆయన గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్థానికులతో కలిసి ఉత్సాహంగా గడిపారు.

ఈసందర్భంగామంత్రికందులదుర్గేష్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటేనే కళలు, సంస్కృతి, ఆత్మీయతలకు నిలయమని కొనియాడారు.“తరతరాలుగా వస్తున్న ‘బల్లలపండుగ‘ వంటి వినూత్న సంప్రదాయాలు సమాజంలోఐక్యతను,సోదరభావాన్ని పెంపొందిస్తా యి. వృత్తిధర్మాన్ని కాపాడుకుంటూనే ఇలాంటి స్థానిక ఉత్సవాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది“ అని ఆయన పేర్కొన్నారు. రజకులు ఆర్థికంగానిలదొక్కుకొని మరింత ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు.

అధునాతన సౌకర్యాలతో ధోబీఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.సాంస్కృతిక నగరమైన రాజమహేంద్రవరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కూటమి ప్రభుత్వం కట్టు బడి ఉందని మంత్రి దుర్గేష్ స్పష్టంచేశారు. గోదావరి తీర ప్రాంతాన్ని,ఇలాంటిచారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలను పర్యాటక

- తరువాయి 2లో..

# నెల్లిపాకలో అన్న ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు





**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా టీడీపీ నాయకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకులు మాట్లాడుతూ మరణం లేని మహా నాయకుడు యుగానికి ఒక్కడు అన్న ఎన్టీఆర్ అని, మూడక్షరాల ప్రభంజనం ఎన్టీఆర్ అని, తెలుగువారి కీర్తిని ఎలుగెత్తిచాటిన ఘనత అన్న ఎన్టీఆర్ అని, ఆంధ్రుల ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ అని, నిరుపేదలకు ఆహార భద్రత, ఆవాసం కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి, పేదల గుండెల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న దైవం అన్న ఎన్టీఆర్ అని, తెలుగు జాతికి, తెలుగు సంస్కృతికి, తెలుగు భాషకు ఎనలేని సేవలందించిన తెలుగు వెలుగు అన్న ఎన్టీఆర్ అని వారు అన్నారు. తదనంతరం నెల్లిపాక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పాటి చల పతిరావు, కిలారి వెంకన్న, మాజీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెలుగు యువత నాయకులు నలజల శ్రీకాంత్, మండల నాయకులు కణితి మధు, పురేటి వెంకన్న, యూనిట్ ఇన్చార్జ ఏలూరు వెంకన్న, జనసేన మండల అధ్యక్షులు గంగాధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గోండేలా నరేష్, మండలపు రామారావు, ముప్పాల చిన్న వెంకన్న, సూర్యనారాయణ, నూకల దివ్య, మాణిక్యాల వీరస్వామి, వార్డు మెంబర్, మొద్దోజు విశ్వనాథం,పల్లాడ నవీను,నరసయ్య,వీర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు 'కోట' టిడిపి నేతల ఘన నివాళులు

**కామవరపుకోట,మేజర్‌న్యూస్ :** కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి కొత్తూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని పంచాయతీల నుంచి కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని, శక పురుషుడు అని, తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ఎన్నో సంస్కరణలు, సంక్షేమ పథకాలు, వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ఘనుడని ఆయన మార్గం ఇప్పటికి ఆదర్శమని తెలిపారు. మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని దశ దిశల వ్యాపింప చేశారని పరిపాలనలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని ఆయన మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమ దిశగా నడిపిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు, జనసేన అధ్యక్షుడు షేక్ వలి, మాజీ ఎంపీపీ మద్ది పోటి నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు తూతా బాలాజీ కుమార్, ఘంటా మాధవరావు, సర్పంచులు కరిపోతు అనూష భాగ్యరాజ్, గోరింక దాసు, వేముల నాగేశ్వరరావు, గూడపాటి



కేశవరావు, పసుమర్తి పార్థసా రథి బాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఘంటా సత్యం బాబు, జుజ్జురి బాబ్జి, ఏఎంసి డైరెక్టర్ డోలా విజయ్, వజీర్ ఖాన్, సాల్మన్ రాజు, పొన్ను బోయిన సురేష్, మరీదు వెంకట రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రాజుల పాటి లక్ష్మీనారాయణ, మాన్యం దుర్గారావు, పాల శ్రీనివాస్, వడ్లమూడి సత్యనారాయణ, బేతిన వెంకట రావు, నెక్కలపూడి మల్లికార్జునరావు, వేముల హనుమంతు కరిపోతు కృష్ణ దొడ్డాకుల గంగాధరరావు, బొల్లు బోయిన కళ్యాణం, పాకలపాటి రవి, మొట్టికాయల నాగయ్య, నందిగం శ్రీనివాసరావు, బొప్పన వీరశేఖర రావు, అడపా సత్యనారాయణ, కొల్లిపల్లి ధర్మారావు, కలిదిండి పుల్లం రాజు, మురారి రాజకుమారి, జనసేన వీరబాబు, తోటకూర వెంకట రావు, మున్నంగి శ్రీనివాసరావు, బిజెపి కాకి సురేష్ కుమార్, భాను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి-ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్;** దేశాని కి విశేష సేవలందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. రాజకీయరంగంలో సామాన్యులకు సైతం అవకాశాలు కల్పించి నాయకులుగా తయారుచేసిన ఘనత మహానేత ఎన్టీఆర్ కు దక్కిందని శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తాడేపల్లిగూడెం మండలం పెదతాడపల్లి కూడలి, పట్టణంలోని శేష్ మహల్ రోడ్డు కూడలి లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 40 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 9 నెలల్లో ఓడించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించారని అన్నారు. కిలో బియ్యం రెండు రూపాయల పథకం ద్వారా పేదలకు అన్నం పెట్టారని, దేశంలో సంక్షేమ కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. తాను మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక కావటం ఎన్టీఆర్ వేసిన పునాది వల్లే సాధ్యమైందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, సూపర్ సిక్స్ హామీలు తదితర కార్యక్రమాలన్నీ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పూర్తి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, అడపా ప్రసాద్, వర్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, వాదపల్లి సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, పోతుల అన్నవరం, పరిమి సురేష్, దాసరి అప్పన్న, పాలూరు వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగుజాతి 'ఆత్మగౌరవ' శిఖరం..

మొదటిపేజి తరువాయి

పూలమాలలువేసి మంత్రి సుభాష్‌నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు కాదు, ఒక సామాజిక విప్లవం. పార్టీ స్థాపించిన అతి స్వల్ప కాలంలోనే అధికారంలోకి వచ్చి, రికార్డు సృష్టించిన ఏకైక ధీశాలి ఆయన. రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలతో సంక్షేమానికి సరికొత్త అర్థం చెప్పారు.ఢిల్లీ రాజకీయాలను సైతం శాసించి, తెలుగువాడి సత్తా ఏంటో ప్రపంచానికి చూపించారు" అని మంత్రి భావోద్వేగంగా పేర్కొన్నారు.

**శ్రేణుల కోలాహలం – ముక్తకంఠంతో నివాళి**

కూటమి పార్టీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

– వసంశెట్టి సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ "ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సామాజిక న్యాయం నేటి తరానికి దిక్సూచి. ఆయన ఆశయ సాధనే మన అసలైన నివాళి అన్నారు.

– జనసేన నియోజవర్గం ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ "తెలుగు జాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్ పేరు అజరామరం. ఆయన తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.

తరలివచ్చిన జనవాహిని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు మేడిశెట్టి రవికుమార్, సలాది నాయుడు, గరికపాటి సూర్యనారాయణ, మహిళా నేతలు జాస్తి విజయలక్ష్మి తదితరులు పాల్గొని అన్నగారికి అంజలి ఘటించారు. రామచంద్రపురం వీధులన్నీ 'జై ఎన్టీఆర్' నినాదాలతో మారుమోగాయి.

"ఆయన ఒక వ్యక్తి కాదు.. అణగారిన వర్గాల శక్తి! రెండు రూపాయలకే బియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన ఆపద్బాంధవుడు. పసుపు జెండాను జాతీయ వేదికపై రెపరెపలాడించిన ఆ మహనీయుడి స్ఫూర్తితో.. నేడు మంత్రి సుభాష్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో రామచంద్రపురం!" అని ప్రజలు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా మహిళలు, ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్

మొదటిపేజి తరువాయి

రెవెన్యూ క్లినిక్‌కు హాజరై వినతులను స్వీకరిస్తారని తెలిపారు. అలాగే ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించేందుకు సంబంధిత ఏఓ, డీటీ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు మండల సర్వేయర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు తమకు సంబంధించిన అన్ని రికార్డులతో తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. రైతులు మరియు ప్రజలు తమ భూసంబంధిత సమస్యలు, రెవెన్యూ సమస్యలను ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించిన వ్యక్తి ఎన్టీఆర్**

మొదటిపేజి తరువాయి

నిర్లక్ష్యం వల్ల అన్నా క్యాంటీన్లు రద్దుచేసి, పేదల చేతుల్లో అన్నం ముద్ద నేలపాలయ్యేలా చేశారని, తిరిగి త్వరలోనే కొత్తపేటలో అన్నాక్యాంటీన్ ప్రారంభిస్తామని ఈసంద ర్భంగా ఎమ్మెల్యే తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో ముత్యాల బాబ్జి,గనిశెట్టి వీరేష్,గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, చిలువూరి సతీష్‌రాజు, బిజెపి నాయకులు పాలూరి సత్యానందం, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్త లు, అభిమానులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 'బల్లల పండుగ'

మొదటిపేజి తరువాయి

కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అంతకుముందు శేషయ్య మెట్ట ప్రాంత ప్రజలు మంత్రి దుర్గేష్‌కి ఘనస్వాగతం పలికారు.

ఈ పండుగలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.స్థానిక ప్రజలతో ముచ్చటించిన మంత్రి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు,పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పట్టుదలే తెదేపా విజయానికి తారకమంత్రం



- సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమం ఖాయం
- కిలో రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టింది అన్న ఎన్టీఆర్
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో నాయకులు

**ఎటపాక, మేజర్ న్యూస్ :** తలపెట్టిన పనిని పూర్తి చేయడంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారకరామారావు పట్టుదల, స్ఫూర్తి తెదేపా పార్టీ విజయానికి తారక మంత్రంలా పని చేసిందని, దాన్ని పాటించడమే యుగపురుషుడికి అందరూ ఇచ్చే ఘననివాళి అని టిడిపి రాష్ట్ర నాయకులు ముప్పా శ్రీనివాస్, ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , టిడిపి మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ ప్రెసిడెంట్ మాచినేని రాజేష్, భద్రాచలం బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ కొనియాడారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నంలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గార్లపాటి శ్రీనివాసరావు, గార్లపాటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భౌతికంగా ప్రజలకు దూరమై 30 ఏళ్ళు అయ్యిందని, అయినా జన హృదయాల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. తెలుగు జాతి వారికి తెలుగు వారుగా గుర్తింపు లేక మద్రాసీలుగా ముద్రపడినప్పుడు ఎన్టీఆర్ ఆ ముద్రను తుడిచివేశారని, తెలుగు జాతి యశస్సును దశదిశలా చాటారని ఉద్ఘాటించారు. సినీ రంగంలో పౌరాణిక పాత్రలకు ఆయన జీవం పోశారని, ఒకప్రక్క శ్రీకృష్ణుడు, రాముడుగా, మరోవైపు సాంఘిక చిత్ర కథా నాయకుడుగా, ప్రజల మనస్సులపై ప్రగాఢ ముద్రవేశారని, దుర్యోధనుడు, రావణుడు లాంటి ప్రతినాయక పాత్రలకు ఔన్నత్యం చేకూర్చి మెప్పించారన్నారు. కిలో రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదలకు కడుపునిండా అన్నం తినే అవకాశం కల్పించారని, నిరుపేదలకు తొలిసారిగా దేశంలో పక్కా ఇళ్లు నిర్మించి అందజేసింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అన్నగారి బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అంతేకాకుండా ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. సకాలంలో పేదలకు రేషన్, ఫించన్లు అందజేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, మాజీ ఎంపీటీసీ ఎన్.ఎస్.ఎన్. చౌదరి, మాజీ జడ్పీటీసీ గోడేటి రవికుమార్, గొమ్ముకొత్తగూడెం ఎంపీటీసీ పాయం దేవి, ఎస్.కె.అజీమ్, తెలుగు యువత మండల అధ్యక్షులు నలజాల మధు, పంతాడి అంజి, గార్లపాటి రామారావు, గార్లపాటి కేశవరావు, చేకూరి సత్యనారాయణ, బొజ్జ వెంకన్న, సింగిరెడ్డి వెంకటరెడ్డి, నూతలపాటి నాగేశ్వరరావు, తోటకూర భార్గవ్, దొడ్డపునేని స్వరూప, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, పుట్టి అప్పారావు, బుటారు రుక్మిణి, దొడ్డపునేని హరి, అనుగోజు మురళి, గోసుల వీర్రాజు, పసుపులేటి రాంబాబు, పెద్దినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


# వేమనకు చిర్ల ఘన నివాళి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రజాకవి, సమాజ సంస్కర్త యోగి వేమన జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని వేమన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ, వేమన తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని సామాన్య ప్రజల భాషలో పద్యాలు రాసి, సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, కుల వివక్ష, అణచివేతలను ప్రశ్నించిన ధైర్యశాలి కవిగా వేమనను కొనియాడారు. సమానత్వం, సత్యం, నీతి, మానవత్వం వంటి విలువలను ప్రజల మధ్యకి తీసుకువచ్చిన మహనీయుడు వేమన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ గ్రూప్ అధినేత కొవ్వూరి నరేష్ కుమార్ రెడ్డి, వేమన సంఘ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవం





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్:** ఆత్రేయపురం గ్రామ దేవత కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మహొత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆడపడుచులు చుట్టాలుతో కలిసి మొక్కుబడులు తీర్చుకున్నారు. అమ్మవారికి కుంకుమ పూజలు జరిపి వడపప్పు పానకాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అధ్యక్షతన నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించి, 9 నెలల్లోనే అధికారం చేజిక్కించుకున్న ఎన్టీఆర్ చరిత్ర గురించి, రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఆయన చేసిన అభివృద్ధి గురించి సీతంశెట్టి వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు, స్టేట్ నూర్ భాషా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాన్, ఎఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, క్లస్టర్ ఇంచార్జ్ కారం సింహాచలం, నియోజక వర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు పండా చెల్లన్న దొర, వై నిరంజనీ దేవి, సిద్ధ వెంకన్న దొర, సాదల సత్యవతి, కారం శేషాయమ్మ, సూర్యనారాయణ రాజు, రామకృష్ణ, పి.రమణ, గణపతి, బోస్, గల్లా సత్తిబాబు, చెల్లారెడ్డి, సూరిబాబు, పారా వెంకన్న, అబ్బులు, బాలు రెడ్డి, షరీఫ్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు నందమూరి తారక రామారావు చేసిన సేవలు మరువలేనివని ఎప్పటికీ కూడా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని టిడిపి మండల మాజీ అధ్యక్షుడు ముల్లపూడి భాస్కరరావు అన్నారు. మండలంలోని పేరవరం గ్రామంలో ఆయన 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాకలపూడి వెంకట కృష్ణారావు, నారాలశెట్టి వెంకన్న, నాగిరెడ్డి సత్యనారాయణ, కుటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పెద్దాపురం పట్టణంలోని స్థానిక అనాధాశ్రమం వద్ద (నిర్మాణంలో ఉన్న) ఆదివారం ఎన్‌టిఆర్ విగ్రహానికి పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజప్ప మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్‌టిఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు ఇప్పటికి ప్రజల గుండెల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, తూతిక రాజు, ఎండి.ఆరిఫ్ ఆలీ, నూనె రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబి), రేలంగి వెంకట్రావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే సంప్రదించండి. సెల్ : 9032209779

# ఏజెన్సీ ప్రాంతాలకు పోటెత్తిన పర్యాటకులు





- వేల వాహనాల రాకపోకలతో స్తంభించిన ట్రాఫిక్
- కొండ వాగుల్లో జలకాలాటలు
- పర్యాటక ప్రదేశాల్లో భద్రత చర్యలు శూన్యం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం, మారేడుమిల్లి అటవీ ప్రాంతాలకు ఆదివారం పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేల సంఖ్యలో పర్యాటక వాహనాలు రావడంతో రాజమండ్రి - రంపచోడవరం - మారేడుమిల్లి - భద్రాచలం ప్రధాన రహదారిలో పలుచోట్ల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించింది. ప్రధాన రహదారికి ఇరువైపులా వాహనాలు కిక్కిరిసి పోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం సమీపంలో సీతపల్లి వాగు వద్ద వందలాది వాహనాల్లో పర్యాటకులు సందడి చేసారు. వాగులో బండరాళ్ళు, ఊబులు ఉన్నా పర్యాటకులు లెక్కచేయకుండా వాగులో జలకాలాటలు ఆడారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో ప్రమాదకరమైన రోడ్డు మలుపులు ఉన్నా పర్యాటక వాహనాలు వేగంగా నడపడంతో ప్రజలు, ప్రయాణికులు భయందోళనకు గురయ్యారు. గతంలో పర్యాటక ప్రదేశాలలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ పర్యాటకులు ఎటువంటి ముందు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం విచారకరం. అలాగే రంప జలపాతం, మారేడుమిల్లి పర్యాటక ప్రదేశాలలో జనం రద్దీతో కిటకిటలాడాయి. సంక్రాంతి పండుగ తర్వాత సెలవులు పూర్తికావడంతో ఆదివారం పర్యాటక ప్రదేశాలకు పెద్ద సంఖ్యలో వాహనాలు రావడం విశేషం. అలాగే సీతపల్లి మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ చేసుకునే భక్తులతో ఆలయం పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. కాగా పర్యాటక ప్రాంతాల్లో మందు



బాబులు ఎక్కడబడితే అక్కడ మద్యం సేవించి అలజడి సృష్టించడంతో స్థానికులు, పర్యాటకులు ఇబ్బందులకు గురయ్యారు. అలాగే పర్యాటకులు వేల సంఖ్యలో రావడంతో ఏజెన్సీ మండల కేంద్రాలలో వ్యాపార సముదాయాలు రద్దీగా మారాయి. బొంగు చికెన్, బొంగు బిర్యానీకి ఏజెన్సీ ప్రాంతం ఫేమస్ కావడంతో వ్యాపారం జోరుగా సాగింది. పర్యాటక ప్రాంతాల్లో సరైన పారిశుధ్య చర్యలు చేపట్టక పోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. వచ్చిన పర్యాటకులు ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడంతో స్థానికులకు అసౌకర్యంగా ఉంటుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని పర్యాటక ప్రదేశాలలో సరైన భద్రతా చర్యలు చేపట్టకపోవడంతో పర్యాటకులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదకర ప్రదేశాలలో రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



## ఉద్యోగ మేళాలో 25 మంది ఎంపిక

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో వారం వారం నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా 18వ తేదీ ఆదివారం నిర్వహించిన 33వ జాబ్ మేళాలో ఉపాధి మరియు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 25 మంది వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. రేడియంట్ టెక్నాలజీస్‌కు 9 మంది, జెన్ టెక్నాలజీస్ కంపెనీకు 13 మంది, జెన్ప్యాక్ట్ కు ప్రాథమికంగా 3 ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన వాళ్ళందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత సత్యంకి అలాగే ఉపాధి ప్రాజెక్టు డైరెక్టర్ రామ్ కుమార్‌కి అలాగే కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఆత్మ కమిటీ అధ్యక్షులుగా ముదునూరి వెంకటరాజు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం ఆత్మా సంక్షేమ సొసైటీ స్థానిక కమిటీ అధ్యక్షులుగా వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజును నియమించినట్లు ఆత్మ అధ్యక్షులు డాక్టర్ వేగేశ్న తమ్మి రాజు తెలిపారు. ఆయన అధ్యక్షతన వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వేగేశ్న రామకృష్ణంరాజు స్వగృహంలో ఆదివారం ఆత్మ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులను ఉద్దేశించి అధ్యక్షులు తమ్మిరాజు మాట్లాడుతూ ఆత్మ స్థానిక కమిటీ అధ్యక్షులుగా వెంకటరాజును సభ్యుల ఆమోదంతో నియమిస్తున్నట్లు ఆత్మ సంక్షేమ సొసైటీ కార్యక్రమాలను, గతంలో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశాల నిర్ణయాలను సభ్యులకు తెలిపి ఆమోదం కోరారు. ఆత్మ సంక్షేమ సొసైటీ ఆత్రేయపురం మండల పరిసర ప్రాంతాలలో మరింత బాగా పనిచేయడానికి నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆత్రేయపురం గ్రామాభివృద్ధికి చేస్తున్న కృషిని, ప్రధానంగా అత్యంత పురాతనమైన సుమారు 350 సంవత్సరాలు పూర్వం నిర్మించిన శివ కేశవులు ఆలయాలు శిధిలం కావడంతో వాటి పునర్నిర్మాణానికి ప్రజల విరాళాల సహకారంతో దేవాదాయ శాఖ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సభలో పాల్గొన్న ప్రముఖులు ఆత్మ అధ్యక్షులు డాక్టర్ వేగేశ్న తమ్మి రాజు, డాక్టర్ వేగేశ్న రామకృష్ణ రాజు, కల్నల్ బులుసు ఎస్సార్ ఎమ్, కామేశ్వరి వదలి మెడికల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో




పదవి విరమణ చేసిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలాజీ ముక్కవల్లి శ్రీరామచంద్రమూర్తి, అయ్యగారి వెంకటరామయ్య, కట్టంగ జమీందారు కుమార్తె కామేశ్వరిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఆత్రేయపురం చాప్టర్ అధ్యక్షురాలు ఉద్దరాజు విజయలక్ష్మి, ఆత్మ జాయింట్ సెక్రెటరీ సిహెచ్. చినవెంకటరాజు, కార్యవర్గ సభ్యులు మంతెన ఆనందరాజు, స్థానిక ప్రముఖులు ఆత్మ సంక్షేమ సొసైటీ సభ్యులు డాక్టర్ సిహెచ్.వి. సుబ్బ రాజు, అయ్యగారి సుబ్బారావు, ఎం.సోమరాజు, గోరింట వెంకటరాజు, విశ్వనాథరాజు, శివాజీ రాజు, జంపన కృష్ణంరాజు, గాదిరాజు ప్రసాదరాజు, వేగేశ్న శ్రీను, ఆలయాల చైర్మన్‌లు ప్రసాదరాజు, పులపర్తి కాశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం

- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపం డితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు

- ఎస్సై చినబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మోటార్ వాహన చట్టం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జడ్డంగి ఎస్సై చిన్నబాబు హెచ్చరించారు. ఆదివారం జడ్డంగి చెక్‌పోస్ట్ వద్ద సీఐ గౌరీ శంకర్‌తో కలిసి వాహన తనిఖీలు చేపట్టి రికార్డులు సక్రమంగా లేని వాహనాలకు చాలానాలు విధించారు. అనంతరం వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాల్సిన అవసరం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు వెంటనే సహాయం అందించడం, అలానే మోటార్ వాహన చట్టంలోని ముఖ్యమైన నిబంధనలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు.ప్రజలు రోడ్డు భద్రతను తమ బాధ్యతగా తీసుకొని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు.

## ఆధునిక యుగంలో హరిదాసు శ్రీ మహావిష్ణువుకి ప్రతిరూపం

- శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు పచ్చిపాల ప్రసాదరావు





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సంక్రాంతిని పురస్కరించుకుని హరిదాసులు నెల గంట నుండి పెద్ద పండుగ వరకు ఊరూరా తిరుగు తూ సనాతన ధర్మాన్ని, సంస్కృ తిని చాటిచెప్పే ప్రక్రియలో భా గంగా హరిదాసును సత్కరిం చడం ఎంతో గొప్ప అభినందనీయమని, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం అధ్యక్షులు మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు తెలిపారు.

ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో కలసి గోరింట గ్రామంలో వారి ఇంట ఆదివారం హరిదా సును దుశ్శాలువలతో కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే దానధర్మాలు అందుకుని, వారికి ఆయురారోగ్యాలు, భోగభాగ్యాలు కలగాలని, దీవించేవారు హరిదాసులు అని, అలాగే యజ్ఞయాగాలు వల్ల వచ్చే ఫలితం హరిదాసులకు దానం చేయడం వల్ల వస్తుందని, పురాణాలు పేర్కొంటున్నాయని, అలాగే ధనుర్మాసంలో దైవనామ సంకీర్తనతో గ్రామ గ్రామాన ఎంతో వైభవంగా నెల రోజుల పాటు భక్తి గీతాలతో అలరించడం ఎంతో అభినందనీయమని ప్రసాదరావు తెలిపారు. హరిదాసును సన్మానించిన వారిలో పచ్చిపాల ప్రసాదరావు బుచ్చామణి దంపతులు, వారి కుమారులు శ్రీ దొరబాబు, దివ్యతేజ, కుటుంబ సభ్యులు పల్లవి, నయనిశ్రీ, వేదాన్షి, తదితరులు ఉన్నారు.

# ప్రజా సేవకు పరమార్థం రక్తదానం

- ఎన్‌టీఆర్ ఆశయాల సాధనకు కృషి
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఆణిముత్యం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) వర్థంతి సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, మన బాధ్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం రూరల్ మాలపాడు గ్రామంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే ఎన్‌టీఆర్ రాజకీయ తత్వమని పేర్కొన్నారు. అటువంటి మహానాయకుడి స్మృతిలో రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రజా సేవకు సార్థక రూపమని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఇది సమాజానికి అంకితభావంతో చేసే అత్యున్నత మానవీయ కార్యం అని మంత్రి కొనియాడారు. రక్తదానం వల్ల అత్యవసర వైద్య అవసరాలు తీరడమే కాకుండా, దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, ముఖ్యంగా ప్రమాదాలు, ప్రసూతి సమస్యలు, శస్త్రచికిత్సలు వంటి సంక్షోభ సందర్భాల్లో రక్తదానం ప్రాణాధారమవుతుందని మంత్రి వివరించారు. యువత, పార్టీ శ్రేణులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్‌టీఆర్ బాటలో ప్రజల కోసం పనిచేయడమే నిజమైన రాజకీయ సేవ అని స్పష్టం చేసారు. రక్తదానం చేసిన ప్రతి దాత రాజకీయంగా కాకుండా మానవీయంగా సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని రక్తదానం చేసి ఎన్‌టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

క్రికెట ఆడి సందడి చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్

నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కొద్దిసేపు క్రికెట్ ఆడి అలరించారు. మాలపాడు గ్రామంలో అంబేద్కర్ మెమోరియల్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రికెట్ కిట్స్, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందించిన మంత్రి వారితో కొద్దిసేపు క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహపరిచారు. యువతతో మంత్రి క్రికెట్ ఆడటం పట్ల పలువురు ఆనంద వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మన బాధ్యత ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు గారా అజయ్ కుమార్, జోనల్ ఇన్ ఛార్జ్ కాశీ నరేంద్ర, అంబేద్కర్ మెమోరియల్ క్రికెట్ యూత్, మాలపాడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. మన బాధ్యత ఫౌండేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బత్తుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, సంజీవని వాలంటరీ బ్లడ్ సెంటర్ ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మెన్ వాసంశెట్టి సత్యం, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, నాటక అకాడమీ చైర్మన్ పెంకె అన్నపూర్ణ, కాజూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి (డాక్టర్ బాబు) మేడిశెట్టి సూర్యనారాయణ, కవల నానాజీ తదితరులు పాల్గొన్నారు. గత 15 సంవత్సరాలనుండి ఎన్నో సేవా, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన ఫౌండేషన్ వారికి మంత్రి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ




**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో జనవరి 18వ తేదీ ఆదివారం పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిడదవోలు రంగా ప్రసాద్ సోదరుడు రంగా వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో 60 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 316 జి జిల్లా లయన్స్ గవర్నర్ ఎన్ పాపారావు నాయుడు అరుణ దంపతులు, గాట్ జిల్లా కోఆర్డినేటర్ వంక రాజకుమారి హాజరై వృద్ధులకు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమ ంలో పెరవలి మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దేవరపు వెంకట రాయుడు జయవాణి దంపతులు, కార్యదర్శి సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ లు సిరిగినీడి శేషగిరిరావు, కోలా సీతయ్య నాయుడు, డైరెక్టర్లు కోటిపల్లి మురళీకృష్ణ, ఏడిద వీర వెంకట సత్యనారాయణ, బృందావనం కృష్ణారావు, పొప్పుప్పు హరే రామ్ ప్రసాద్, దేవరపు ఏడుకొండలు, యాతం రామకృష్ణ, గాదిరాజు చంటి రాజు నూతన మెంబర్లు పొప్పుప్పు నాగేశ్వరరావు, కర్రీ చిన్నలు హాజరయ్యారు.

# ఫిబ్రవరి 22న బాడీ బిల్డింగ్ స్టేట్ ఛాంపియన్‌షిప్ పోటీలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా బాడీ బిల్డర్స్‌ను ప్రోత్సహించేందుకు ది న్యూ ఆంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కృషి చేస్తుందని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ఎంతోమంది మిస్టర్ ఆంధ్రాలను అందించిన కాకినాడ నగరంలో ఫిబ్రవరి 22వ తేదీన బాడీ బిల్డింగ్ స్టేట్ చాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ కాసిం జిల్లా సెక్రెటరీ కిరణ్ రెడ్డి తెలిపారు. కాకినాడ ఆనందభారతి గ్రౌండ్స్ లో గల జిమ్ లో ది న్యూ ఆంధ్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది సమావేశంలో ది న్యూ కాకినాడ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని స్టేట్ అసోసి యేషన్‌కు అనుబంధంగా ప్రకటించింది.

ఈ సందర్భంగా ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించనున్న స్టేట్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీల బ్రోచర్లను అసోసియేషన్ చైర్మన్ కే పద్మనాభం మాజీ వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌లు ఆవిష్కరించారు. సమావేశానికి విచ్చేసిన స్టేట్ సెక్రటరీ కాసింను అసోసియేషన్ చైర్మన్ పద్మనాభ సాలువ కప్పి జ్ఞాపికను బహుకరించి సత్కరించారు. అదేవిధంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని స్టేట్ అసోసియే షన్ సెక్రటరీ కాసిం సాలువల కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా స్టేట్ సెక్రెటరీ ఖాసిం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బాడీ బిల్డింగ్ ను ప్రోత్సహించేందుకు ఇకపై ప్రతినెల ఒక్కొక్క జిల్లాలో స్టేట్ మీట్‌లు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా సెక్రెటరీ కిరణ్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన జరిగే స్టేట్ మీట్ ను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో బాడీ బిల్డర్స్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిడకా శేషు మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అసోసియేషన్ తన వంతు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ది న్యూ కాకినాడ బాడీ బిల్డింగ్ అసోసియే షన్ సభ్యులు రమణారెడ్డి సురేష్ మూర్తి రాజేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాలెపు రాఘవేంద్ర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** చిన్నారులకు నైతిక విలువలు పెంపొందించడం మహిళలు స్వయం ఉపాధికి అవసరమైన కొత్త శిక్షణ అందించి వారికి కుట్టుమిషన్లు అందించటం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బర్రె నాగేశ్వరరావు పాలెపు రాఘవేంద్ర మెమొరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని మెడికవర్ హాస్పిటల్ ఫిజీషియన్ డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. కాకినాడ జగన్నాథపురం లో గల బర్రి నాగేశ్వరరావు పాలపు రాఘవేంద్రరావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ట్రస్ట్ ట్రష్టి వివిఎస్ఎన్ మూర్తి అధ్యక్షత వహించగా మెడికవర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ శశిరేఖ దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు గురించి ట్రస్ట్ ట్రస్ట్ మూర్తి వివరించారు ముఖ్య అతిథి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేస్తున్న బర్రి నాగేశ్వరరావు పాలపు రాఘ వేంద్ర రావు మెమరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమన్నారు . భవిష్యత్తులో ట్రస్ట్ కార్యాలయంలో ప్రతినెల ఆదివారం రోజు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. డాక్టర్ శశిరేఖ మాట్లాడుతూ ఉన్నారు. అనంతరం కుట్టు శిక్షణలో మహిళలు రూపొందించిన డ్రెస్సులను డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ శశిరేఖ దంపతులు పరిశీలించారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చిన్నారులకు నిర్వహించిన ఆట్ల పోటీల్లో విజేతలకు అతిధులు డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ శశిరేఖ దంపతులు ట్రస్ట్ సభ్యులు బహుమతులు అందజే శారు. అదేవిధంగా కుట్టు శిక్షణ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ట్రస్టీలు భారతి, శాంతి, సభ్యులు మల్లికార్జున్ రావు, ఆర్ జి రామారావు, తాతారావు, వినయ్, సత్యవేణి, సాయి, రామకృష్ణ, శ్రీనివాస్, సుబ్బారాయుడు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## నేడు ఆర్డీఓ కార్యాలయంలో పిజిఆర్ఎస్ నిర్వహణ

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన శేషారావు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు భాషకి, సంస్కృతికి ఎనలేని ఖ్యాతి కల్పించిన తెలుగుతేజం నందమూరితారకరామారావు వర్ధంతి సందర్భంగా జనవరి 18వ తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో నిడదవోలు నరసాపురం రహదారి ప్రక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లిశేషారావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాజీ తెదేపా మండల పార్టీ అధ్యక్షులు సలాది కృష్ణమూర్తి ఆర్థిక సహాయంతో పేదలకు వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యకి

**- తెలుగుఖ్యాతి దివ్యతేజం ఎన్టీఆర్**
**- ఎన్టీఆర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** తెలుగుఖ్యాతిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత శక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రంలో గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఆదివారం తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి ఒక మరువలేని చిరస్థాయి స్వరమని కొనియాడారు. ఆయన అప్పటికే రాజకీయంలో ఎదురులేని శక్తిగా ఉన్న రాజకీయపార్టీలను మట్టికరిపించి తెలుగుదేశంపార్టీని స్థాపించి ఆనతికాలంలోనే పసుపు జెండాను రెప రెపలాడించిన చరిత్ర ఆయనకే సొంతం అన్నారు. ఆయన కోట్లాది తెలుగు ప్రజలకు ఎంటీవోడు, మహిళలకు అన్నగారుగా పేరుగాంచిన ఘనాపాటి అన్నారు. ఆయన జనవరి 18, 1996న మరణించి మూడు దశాబ్దాలు గడిచినా దేశవ్యాప్తముగా ప్రాముఖ్యశీగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ప్రజల హృదయాల్లో ఇప్పటికీ మారుమోగుతున్న పేరు ఆయనకే సొంతం అన్నారు.

తెలుగునాట ఎన్టీఆర్ సినిమా అన్న భావనకే ప్రతీకగా మారిపోయారని కొనియాడారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రలు వెండితెరపై మరే పాత్ర అయినా సాక్షాత్తు ఆవిష్కరించే తీరు చిరస్మరనీయమన్నారు, ఆయా పాత్రలు తెలుగు ప్రజల సామూహిక సాంస్కృతిక చైతన్యంలో శాశ్వత కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టినట్లు పేర్కొన్నారు. ఆయన కాలంలో తెలుగు సినిమాకు ప్రపంచవ్యాప్త గుర్తింపు పరిమితంగానే ఉన్నప్పటికీ, తెలుగు భాష, ఆత్మగౌరవం, గుర్తింపులను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లినది ఆయనే అని కొనియాడారు. అలాగే ఎన్‌టీఆర్ చేసిన అప్రతిహాస సాంస్కృతిక ప్రతిపాదనలు మరువ లేనివన్నారు. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవాన్ని నాటి దాంతో వారికి ప్రత్యేకమైన సాంస్కృతిక మరియు రాజకీయ స్వరం లభించేటట్లు ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. ఎన్టీఆర్ కన్నుమూసి ముప్పై ఏళ్ల తరువాత కూడా, ఆయన చేపట్టిన అనేక చిరస్థాయి సంస్కరణలు శాశ్వతముగా అజరామరం మైనవవిగా చరిత్రలో నిలిచి పోయాయన్నారు.

రెండురూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, కర్ణాలు, మున్సిఫ్‌లు వంటి సామంత గ్రామధ్యవర్తుల వ్యవస్థ రద్దు, ఇంజినీరింగ్ మరియు మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి సామాన్య ప్రవేశ పరీక్షల ప్రవేశపెట్టడం, మండల మరియు జిల్లా పరిషత్ వ్యవస్థల ద్వారా అధికార వికేంద్రీకరణ, దూరప్రాంతాలకు దూరదర్శన్ ప్రసారాల ద్వారా విద్యను చేరువ చేసిన ముందడుగు.

సామజిక పింఛన్లు జీడిమామిడి మొక్కలు పెంపకం ఇలా అనేకం ఆయన ప్రవేశపెట్టిన కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదు గానీ సమాజాన్ని మౌలికంగా మార్చిన విప్లవాత్మక సాధనాలు గొప్ప సంస్కరణలు అని కొనియాడారు. ఆయన కేవలం ఒక నటుడు ఒక రాజకీయ ధురంధరడు మాత్రమే కాదు, ఆయన ఒక ఉద్యమం, ఒక సాంస్కృతిక పునర్జన్మ, ఒక రాజకీయ మేల్కొలుపని సగర్వముగా తెలుగు ప్రజలు చెప్పుకునే గొప్ప శిఖరమని మహా మహోన్నత శక్తి అని కొనియాడారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజలఆరాధ్యదైవం అని కొనియాడారు. అలాగే ఇటీవల కాలంలో తెదేపా జాతీయ కార్యదర్శి, విద్య, ఐ శాఖల మంత్రి నారా లోకేష్ ద్వారా ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న అద్దేపల్లి చిన్నారావుకి ప్రశంసాపత్రం అందజేశారు.

అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న రాజవొమ్మంగి సీనియర్ నాయకులు జెట్టి అప్పారావును పరామర్శించారు. కార్యక్రమంలో లోతా లక్ష్మణరావు, ముప్పన కేశవ్,గట్టి మాణిక్యం, ముప్పన సావిత్రి,సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, వాసంశెట్టి గంగాధర్, కె. సత్య సుందరం, వజ్రపు అప్పారావు, ఎమ్ మోహన్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పాడా కార్యాలయంలో...నేడు పిజిఆర్ఎస్ కార్యక్రమం

**- పాడా పీడి శ్రీనివాసరావు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పాడా కార్యాలయంలో నేడు అనగా... జనవరి 19 న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించబడుతుందని పాడా పీడీ శ్రీనివాసరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జనవరి 19 వ తేదీ న పిఠాపురం మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద గల పాడా కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుంచి 01:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్)కార్యక్రమానికి రాలేని అర్జీదారులు,వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని, అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# గ్రామీణ ప్రాంతాల్లో చక్కటి సేవలు అందిస్తున్న పెరవలి మండలం లయన్స్ క్లబ్

**- అఫీషియల్ విజిట్‌లో భాగంగా పెరవలి మండలం లయన్స్ క్లబ్‌ను సందర్శించిన 316 జి గవర్నర్ పాపారావు నాయుడు**




**పెరవలి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో పెరవలి మండలం లయన్స్ క్లబ్ చక్కటి సేవలు అందిస్తుందని 316 జి జిల్లా లయన్స్ గవర్నర్ ఎన్వి ఎస్ఎస్ పాపారావు నాయుడు అన్నారు. అఫీషియల్ విజిట్ లో భాగంగా జనవరి 18వ తేదీ ఆదివారం పెరవలి మండలం లయన్స్ క్లబ్ ను సందర్శించి లయన్స్ క్లబ్ ద్వారా చేసిన, చేస్తున్న సామాజిక కార్యక్రమాలను సేవా కార్యక్రమాలను పరిశీలించారు.

ఫాస్ట్ మల్టిపుల్ చైర్ పర్సన్ వంక రవీంద్రనాథ్ గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించాలని తలంపుతో 16 సంవత్సరాల క్రితం పెరవలి మండలం లయన్స్ క్లబ్ స్థాపించారని అప్పటినుండి పనిచేయుచున్న అధ్యక్ష కార్యదర్శులు ఆయన అభిరుచికి తగ్గట్టుగా పనిచేస్తూ చక్కటి సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. తాము పిలుపు ఇచ్చిన కార్యక్రమాలే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న క్లబ్ ప్రెసిడెంట్ దేవరపు వెంకట్రాయుడను, కార్యదర్శి సలాది ఉదయభాస్కరరావును క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా క్లబ్ మెంబర్లుగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ల అందించి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా క్లబ్ నెంబర్లుగా నూతనంగా జాయిన్ అయిన పొప్పుప్పు నాగేశ్వరరావు, కర్రీ చిన్నాలను గవర్నర్ పాపారావు నాయుడు పెరవలి మండలం లయన్స్ క్లబ్‌లోకి ఆహ్వానిస్తూ పిన్నులు బహుకరించారు. అనంతరం తమ క్లబ్బుకు అందిస్తున్న సహకారానికి గాను గవర్నర్ పాపారావు నాయుడు అరుణ దంపతులను క్లబ్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో గాట్ కోఆర్డినేటర్ వంక రాజకుమారి, జిల్లా లయన్స్ కార్యదర్శి ఎస్ కామేశ్వరరావును, చీఫ్ సేవా కోఆర్డినేటర్ రంగా వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు దేవరపు వెంకట రాయుడు, జయవాణి దంపతులు, కార్యదర్శి సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, పాస్ట్ ప్రెసిడెంట్లు సిరిగినీడి శేషగిరిరావు, కోలా సీతయ్య నాయుడు, డైరెక్టర్ లు ఏడిద వీర వెంకట సత్యనారాయణమూర్తి కోటిపల్లి మురళీకృష్ణ, బృందావనం కృష్ణారావు, గాడిరాజు చంటిరాజు, పొప్పుప్పు హరే రాంప్రసాద్, దేవరపు ఏడుకొండలు, యాతం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం ఎన్టీఆర్.....



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా ఘనంగా చాటిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అడ్డతీగల మండల తెలుగుదేశం అధ్యక్షుడు జర్త వెంకట రమణారెడ్డి అన్నారు. ఆదివారం తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలో ఘన నివాళులు అర్పించారు. మెయిన్ రోడ్‌లోని టిడిపి స్తూపం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి పార్టీ శ్రేణుల సమక్షంలో నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. తెలుగు ప్రజలకు రామరాజ్యం లాంటి సుపరిపాలన అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, వంకా సతీష్, బేరా బాలయోగి, శ్రీనివాస్ చౌదరి, బాపనమ్మ, నాగబాబు, గొర్ల సాగర్, కేసనకుర్తి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## 22న నిరవధిక ధర్నాను జయప్రదం చేయండి

**- మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ**



**రాజవొమ్మంగి,మేజర్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మం డలం రమణయ్యపేట నుండి అడ్డతీగల, ఏలేశ్వరం, వై.రామ వరం మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి శిథిలావస్థకు చేరి అధ్వానంగా తయారైంది. ఈ నేపధ్యంలో రోడ్డు పనులు ప్రారంభించే వరకు రహదారి సాధన కమిటీ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా నిరవధిక ధర్నా చేయనున్నట్లు సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు కొంగర మురళీకృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న గురువారం ఉదయం లక్ష్మీపురం జంక్షన్ వద్ద నిరవధిక ధర్నాకు పిలుపునిచ్చామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదివాసి గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు నాయ కులు,వర్తక వ్యాపార సంఘాలు, రైతులు,నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, రాజవొమ్మంగి అడ్డతీగల వైరామవరం మండలాల ప్రజలు అధికసంఖ్యలో ప్రజలు పాల్గొని రోడ్డు సాధనకు కృషి చేయాలని కోరారు.

## ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు... చైతన్య శిఖరం

**- పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాల పేరు కాదని, ఒక చైతన్య శిఖరం అని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా పార్టీ ఆఫీస్, పిఠాపురం మండలం విరవాడ, కుమారపురం మరియు పట్టణం బంగారమ్మ రావి చెట్టు సెంటర్, మిరపకాయల వీధి మరియు ఇందిరా నగర్‌లో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదౌ ఎన్టీఆర్ అంటే ఒక చైతన్య శిఖరరౌ ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మ గౌరవరౌ పేదవాడి గుండెల్లో తీపి జ్ఞాపకరౌ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదించిన మహనీయుడు మన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ప్రజాహితం కోసం పరితపించిన ఆ మహనీయుని 30వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనవరి 19న కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ PGRS యథావిధిగా నిర్వహణ

**- ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, అలాగే CCLA&ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన సూచనల మేరకు, పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్‌లో ముఖ్యంగా భూమి సంబంధిత ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ PGRSకు ఏర్పాట్లు చేసినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్/జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ తెలిపారు. రాజమహేంద్రవరం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక హాల్‌లో రెవెన్యూ అధికారుల సమక్షంలో ఈ రెవెన్యూ క్లినిక్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమంతో పాటు ఈరెవెన్యూ క్లినిక్ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల తహశీల్దార్లు, రాజమహేంద్రవరం మరియు కొవ్వూరు డివిజన్ల రెవెన్యూ డివిజనల్ అధికారులు సోమవారం ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్‌లో నిర్వహించే రెవెన్యూ క్లినిక్‌కు ల్యాప్‌టాప్, కంప్యూటర్ ఆపరేటర్ మరియు అవసరమైన రెవెన్యూ రికార్డులతో తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టాదారు పాసు పుస్తకాలలో నమోదైన తప్పులను సరిదిద్దేందుకు కలెక్టరేట్‌లో మండలాలు వారీగా ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని ఆయా రెవెన్యూ అధికారుల సమక్షంలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

` PGRS యథావిధిగా నిర్వహణ

'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల, మున్సిపల్, గ్రామ, వార్డు సచివాలయాల వరకు యథావిధిగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా మండల స్థాయిల్లో సంబంధిత డిప్యూటీ తహశీల్దార్ / రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్లు PGRS కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు.ప్రజలు తమ వినతులను Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసిన అర్జీల స్థితిగతులపై సమాచారం కోసం 1100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

9552300009 వాట్సప్ గవర్నెన్స్ వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' యాప్ ద్వారా పౌర సేవలు ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, వేగంగా అందించేందుకు 9552300009 వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' యాప్ ద్వారా 36 ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని మేఘా స్వరూప్ తెలిపారు. ప్రజలు ఈ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన వ్యక్తి ఎన్టీఆర్ - ఎమ్మెల్యే



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి యువ నాయకుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి కలిసి రామవరం, పొలమూరు, చిన్న పొలమూరు గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, యువ నాయకుడు మనోజ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి మూల స్తంభంగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడిన వ్యక్తి ఎన్టీఆర్ ని, పార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారం చేపట్టి, ఇందిరాగాంధీ నిరంకుశ పాలనకు స్వస్తి పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ప్రజలకు సంక్షేమ పాలన, అవినీతి రహిత పాలన అందించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని, జాతీయ రాజకీయాల్లో రాష్ట్రం కీలకపాత్ర పోషించడంలో ఎన్టీఆర్ పాత్ర అమోఘమని అన్నారు. ఎన్టీఆర్ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట సెంటర్లో ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 150 మంది టీడీపీ నాయకులు, రక్తదానం చేయగా ఈ రక్తాన్ని కాకినాడ శ్రీ యువసేన రక్త నిధి కేంద్రం సతీష్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు రక్తాన్ని ఇచ్చి శిబిరాన్ని ప్రారంభించారు. తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, ఎన్టీఆర్ వీరాభిమాని దాపర్తి సీతారామయ్య స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఒక ధ్రువతార ఎన్టీఆర్ కోల్పోయి 30 సంవత్సరాలు గడిచిందని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు 150 మంది రక్తదానం చేశారని ఇటువంటి మహనీయుడు ఆత్మ కు శాంతి



చేకూరాలని ఆయన ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశీబాబు, పిల్ల చంటిబాబు, తోట రవి, కుంచె రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, క్లీన్ అండ్ బ్యూటిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, మండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి నాలుగు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏలేటిపాడులో ఘనంగా యోగి వేమన జయంతి ఉత్సవాలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** వేమన జయంతి సందర్భంగా జనవరి 18వ తేదీ ఆదివారం ఏలేటిపాడు గ్రామంలో యోగి వేమన విగ్రహానికి రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన యోగివేమన రెడ్డి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ చిన్న మరియు మధ్య తరగతి న్యూస్ పేపర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు కర్రీ వీర వెంకట సత్యనారాయణ రెడ్డి( గిరి రెడ్డి ) మాట్లాడుతూ యోగివేమన తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని సామాన్య ప్రజల భాషలో పద్యాలు రాసి, సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, కుల వివక్ష, అణచివేతలను ప్రశ్నించిన ధైర్యశాలి అన్నారు. సమాజంలో సమాన త్వం, సత్యం, నీతి, మానవత్వం వంటి విలువలను ప్రజల మధ్యకి తీసుకువచ్చిన మహనీయుడు వేమన అని అటువంటి మహనీయుడిని ఈరోజు తలచుకోవటం శుభపరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు సూరిరెడ్డి, నాగ వెంకట గంగిరెడ్డి, ద్వారంపూడి నర్సిరెడ్డి, క్యాబ్ జెమినీ వైస్ ప్రెసిడెంట్ సత్తి లక్ష్మణ రవీందర్ రెడ్డి, ఎల్ఐసి ఏఓఐ జోనల్ కౌన్సిల్ మెంబర్ సత్తి పాండురంగారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు కొవ్వూరి నాగిరెడ్డి, పొలగం రెడ్డియ్య, సత్తి సత్యనారా యణ రెడ్డి, గుడిమెట్ల సాయికిరణ్ రెడ్డి, సత్తి బుచ్చిరెడ్డి, సత్తి విజయ్ భాస్కర్ రెడ్డి, పులగం విశ్వేశ్వర్ రెడ్డి, రామారెడ్డి, రిటైర్డ్ ఎమ్మార్వో సత్తి సుబ్బిరెడ్డి, పులగం సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యుదయవాది బాదం మాధవరావు

**- మాధవరావు వర్ధంతి సభలో వక్తలు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అభ్యుదయవాది బాదం మాధవరావు అని వక్తలు అన్నారు. అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్, వితరణశీలి, కళాపోషకులు శ్రీ బాదం మాధవరావు తృతీయ వర్ధంతి సందర్భంగా... కుంతీ మాధవస్వామి గుడి ఎదురుగా గల పీఠికాపురం వైభవం గ్రంథాలయం నందు వారి సోదరులు అభ్యుదయ ఫౌండేషన్ చీఫ్ ఆపరేటింగ్ ట్రస్టీ బాదం ఉదయ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... మాధవరావు పిఠాపురంలో విద్య, వైద్య, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు వారు ధన రూపేణా అందించిన సహకారం, మరియు వారు చేసిన సంగీత, సాహిత్య కార్యక్రమాల గురుంచి కొనియాడారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ కళావేదికలో భరతనాట్యం నేర్పుతున్న పిల్లా సత్యనారాయణ, సంగీతం నేర్పుతున్న వింజమూరి గాయత్రి, సమాజిక సేవా కార్యకర్తలు కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, గట్టి శ్రీ కృష్ణ దేవరాయులు, కేవివిఎస్ ప్రసాద్, కొమనాపల్లి అప్పారావు, పైండా శ్రీనివాస్ రావు, వారణాసి కామేశ్వరశర్మ, చిన్నారి సతీష్, బావిశెట్టి లక్ష్మీనారాయణ, లింగంపల్లి రవీంద్ర బాబు, చింతపల్లి సింహాద్రి, నాగేశ్వరరావు పట్టణంలో గల సాహిత్య, సంగీత, సామాజిక సంఘాల ప్రతినిధులుగా హాజరయ్యి నివాళులు అర్పించారు.

### కానూరు-ఉసులుమర్రు ఆర్&బీ రహదారిని పరిశీలించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలో నూతనంగా నిర్మించిన కానూరు-ఉసులుమర్రు ఆర్&బీ ప్రధాన రహదారి పనులను జనవరి 18వ తేదీ ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యక్షంగా పరిశీలించి రహదారి నిర్మాణంలో పాటించిన నాణ్యతా ప్రమాణాలు పనుల పూర్తి స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల భద్రత అంశాలను అధికారులను అడిగి సవివరంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పేదవారి కన్నీరు తుడిచేది కూటమి ప్రభుత్వం






**- రూ.24.61 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు 39 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన మంత్రి సుభాష్**

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** పేదల కష్టకాలంలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఆర్థికఇబ్బందులు,అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఆదివారం మంత్రి సుభాష్ క్యాంపు కార్యాలయంలో 39 మంది లబ్ధిదారులకు రూ. 24 లక్షల 61 వేల 387 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కే.గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సిర్రా సురేష్, వనుం వీరబ్రహ్మం, దిగుమతి వీరబాబు తదితరుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ సాయం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తీవ్రమైన అనారోగ్యాలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాలకు ఆర్థిక ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి కన్నీరు తుడిచే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే అని మంత్రి పేర్కొంటూ, ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి ద్వారా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజలు దళారుల మాటలు నమ్మకుండా నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించాలని సూచించారు.సీఎంఆర్‌ఎఫ్ నిధుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ విధానాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యంగిర హెూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం క్షేత్ర పాలకురాలైన శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యంగిర హెూమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైదిక కమిటీ సభ్యులు పురోహితులు అర్చకుల ఆధ్వర్యంలో జరిపించే ప్రత్యంగిరా హెూమం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు సుదీర్ఘంగా రెండు గంటలపాటు నిర్వహించారు. పూజలో అన్ని రకాల పండ్లు పూజా ద్రవ్యాలు కలిపి మూటగట్టి పూర్ణాహుతితో అగ్ని దేవునికి సమర్పించి కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, భక్తులకు తీర్థ,ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పక్షపాతి చంద్రబాబు ప్రభుత్వం

**- రూ.13,100 కోట్ల బకాయిల విడుదలపై ఎన్జీవోల హర్షం**
**- కాకినాడలో సీఎంను కలిసిన ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గుద్దెత్తి రామ్మోహన్ రావు మరియు కార్యదర్శి మూర్తి; ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని ముఖ్యమంత్రి హామీ**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ప్రభుత్వ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి ప్రస్తుత ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎన్జీవో అధ్యక్షుడు గుద్దెత్తి రామ్మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడానికి జిల్లాకు వచ్చిన సందర్భంలో కాకినాడ హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తేటి రామ్మోహన్ రావు, కార్యదర్శి మూర్తితో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చొరవపై ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఆర్థిక భరోసాతో రెట్టింపు ఉత్సాహం**

గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 30,000 కోట్ల బకాయిల అంశాన్ని రామ్మోహన్ రావు గారు మరియు మూర్తి గారు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే:

- రూ.12,000 కోట్ల పాత బకాయిలను క్లియర్ చేయడం.
- సంక్రాంతి కానుకగా తాజాగా రూ.1,100 కోట్ల నిధులను విడుదల చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

**ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం**

"ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండటం వల్ల, ఉద్యోగులందరూ మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించడానికి



సిద్ధంగా ఉన్నారు. ఉద్యోగుల సమస్యలు తీరడం వల్ల పనితీరు మెరుగుపడటమే కాకుండా, ప్రజల్లో ఉద్యోగుల పట్ల గౌరవం కూడా పెరుగుతుంది," అని రామ్మోహన్ రావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సంస్కరణలు ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి సానుకూల స్పందన**

రామ్మోహన్‌రావు మరియు కార్యదర్శి మూర్తి విన్నపాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. మిగిలిన బకాయిలను సైతం త్వరలోనే చెల్లిస్తామని, ఉద్యోగుల సంక్షేమం తమ ప్రభుత్వ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం ప్రతినిధులు మరియు ఇతర నేతలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథ సేవ



**అన్నవరం,మేజర్ న్యూస్:** శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ సత్యదేవుని రథ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీస్వామి, అమ్మవారి ఉత్సవ మూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పములతో అలంకరించి రథ వాహనంపై ఆశీనులు గావించి వేదపండితుల మంత్రోచ్ఛరణ, మంగళ, వాయిద్యాల నడుమ ఆలయ చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ రథ సేవ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు,దేవస్థానంఅధికారులు,భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా పోలవరం (రంపచోడవరం) జిల్లా ఎటపాక మండలం తోటపల్లి గ్రామంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు మరియు గ్రామ పార్టీ అధ్యక్షుడు దుద్దుకూరి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య మరియు యూనిట్ ఇంచార్జ్ బాచినేని మల్లేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు చేసి పూల మాలతో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించడం జరిగింది. తదనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని, రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదవాడికి ఇల్లు మొట్టమొదట సమకూర్చిన ఘనత రామారావుకి దక్కుతుందని, తెలుగు జాతి మనుగడ ఉన్నంతవరకు తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టి రామారావు చిరస్థాయిగా ఉంటారని నాయకులు సందేశం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోసం రాజులు, సీనియర్ నాయకులు కరి శ్రీనివాసరావు, పూరేటి వెంకటేశ్వరరావు, నలజాల వెంకటేశ్వరరావు, నలజాల శ్రీనివాసరావు, నలజాల ప్రసాద్, రావి విజయ్ మోహన్, వల్లభనేని సాయి కళ్యాణ్, చల్లగురుగుల శ్రీను, దుద్దుకూరి త్రివిక్రమ రావు, మర్లపాటి వెంకన్న, గజ్జల బాలయ్య, కుసుమరాజు వెంకటరత్నం, దుద్దుకూరి కరుణాకర్, భద్రం, ఎన్టీఆర్ అభిమానులు తూము రాజేష్, ఫణి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం రావులపాలెంకు చెందిన దివ్య సిల్క్స్ వారు సమయమంతుల నరసింహారావు రేఖ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.1,00,116 లు విరాళంగా అందించారు. వీరికి అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.